

# ఎవరితను?

కొమ్మూరి పద్మావతీదేవి

"ఎన్నిసార్లు చెప్పినా, బాబి ఆ ముసిలివాడితోనే ఉంటున్నాడు. ఏం చేయను?" అన్నది శాంత.

"ఏడేళ్ళు నిండాయికదా! ఈ వెధవ తన ఈడు వాళ్ళతో ఉండకుండా ఆ గడ్డం ముసిలాడితోనే ఉంటాడేం? పోనీ వాడిని హాస్టల్లో చేర్చేస్తే!"

"వాడిని వదిలి నే ఉండగలనా! స్కూలు బస్సు రావడం ఆలస్యం అయితేనే నా ప్రాణం కొట్టుకు పోతుంది."



చెట్టు క్రింది బ్రతుకు — ఫొటో—ఆర్. బి. షిండే (కొల్హాపూర్-2)

"ఎలాగ? ఏం దారి? ఈ శనిగాడు గడ్డంగాడు మన కిలా దాపరించాడేం?"

బాంకిలో పనిలో ఉన్న రామంకి శాంతకీ బాబి ఒక్కడే.

ఇంటికి ఎదురుగా కొత్తగా కట్టిన ఆ కొట్టు ముందు చేరాడు ఆ ముష్టివాడు. బాబికోసమే తను బతుకుతున్నట్టుగా కళ్లన్ని వాడిమీదే.

చేతిలో ఓ కర్ర, బుజాన ఓ బొంత, సొట్టలుపడ్డ పాతగిన్నె. ఇవీ అతని ఆస్తి. బాబి స్కూలు బస్సు వచ్చేదాకా అక్కడే ఉంటాడు. ఆ బస్సు కదలగానే దాని పక్కనే, నడుస్తూ బాబీనే చూస్తూ వెళ్లిపోతాడు. తిరిగీ బస్సు వచ్చేవేళకి తన చోటికి చేరుకుంటాడు.

పిల్లవాడు బస్సు దిగేసరికి పక్కనే నిలబడి ఎత్తుకుని ముద్దాడి చేతిలో ఓ చిన్న పొట్లం పెట్టి వెళ్లిపోతాడు. శాంత ఎన్నిసార్లో కోప్పడింది. మురికి బట్టలతో పిల్లవాడిని ముట్టుకోవద్దని. ఆ దిక్కుమాలిన పిప్పరమెంట్లు, బన్ను ఇవ్వవద్దన్నది. శాంత మాటలు వినపడనట్లే నవ్వుతూ పోతాడు ఆ బిచ్చగాడు.

బాబీకి ఎంత ఇష్టమో ఆ బిచ్చగాడంటే! సందు దొరికితే వాడి దగ్గిరికి పరుగెత్తి పోతాడు. వాడి ఒళ్లో కూచుని ఒక్కటే ఆటలు, కబుర్లు, నవ్వులు! పిల్లల్ని ఎత్తుకుపోయే బూచివాడని శాంత భయపెట్టింది బాబిని. వాడు వింటేనా!

"వాడి దగ్గిరికి, ఆ మురికివెధవ దగ్గిరికి వెళ్లావంటే చూడు" అంటూ వాలుగు తగలవిచ్చింది.

ఏడ్చి ఏడ్చి అలిసి నిద్రపోతాడేగాని ఆ గడ్డం అతన్ని మాత్రం బాబి వదలడు. విడదీయని ఆ సంబంధం ఏమిటో అర్థంకాదు తల్లికి. తల్లిదండ్రులకన్నా ఆ ముష్టివాడు ఎక్కువ అయ్యాడు బాబికి.

అందంగా ఆకర్షణీయంగా పాలుకారే బుగ్గలతో చిలిపికళ్లతో ఉండే కొడుకుని కొట్టడానికి చేతులు రాక బాధపడిపోతూంది ఆ తల్లి.

చేతులు తిప్పుతూ చెప్పుకుంటూ ఎన్ని కబుర్లు చెబుతాడో బాబీ ఆ గడ్డం అతనితో.

ఆదివారాలు మాత్రం ఆ బిచ్చగాడు ఆటుపక్కలకే రాడు. మిగిలిన రోజులన్నీ ఆ కొట్టు అరుగు అతనిదే.

ఎన్నివిధాల అతన్ని వదిలించుకోవాలని చూసినా, సాధ్యం కాలేదు, ఆ దంపతులకి! పోలీసులకి పట్టిస్తామని బెదిరించారు కూడా.

"బాబీ, వాడి దగ్గిరికి పోకు తండ్రీ!" అన్నది కన్నీళ్లతో శాంత.

తల్లి కన్నీళ్లు తుడుస్తూ—

"మంచివాడమ్మా, ఎన్ని కథలు చెబుతాడు? నవ్వేం చేయడే?" అన్నాడు.

"వాడేం మంచిరా, వెధవా, మురికివెధవ, నే చెబుతాగా, బోలెడు కథలు. ఇక వాడి దగ్గిరికి పోకు.

ఎవరో ముష్టివాడు, చేతిలో ఓ కర్ర, బుజాన ఓ బొంత, సొట్టలు పడ్డ పాత గిన్నె-ఇవీ అతని ఆస్తి. బాబీ బస్సు దిగేసరికి నిలబడి ఎత్తుకుని ముద్దాడి, చేతిలో ఓ చిన్న పొట్లం పెట్టి వెళ్ళిపోతాడు. ఎన్నిసార్లు చెప్పినా ఆ బాబీ తన ఈడువాళ్ళతో ఉండకుండా, ఆ గడ్డం ముష్టివాడితో ఉంటాడు. ఎలా వాణ్ణి వదిలించడం?

చెప్తావా తాడుతేసి ఆ మంచానికి కట్టేస్తా!" అన్నది ఇక కోపం పట్టలేక.

"ఛీ! అవతలికిపో" అంటూ శాంత తనే బాబిని బస్సు ఎక్కించి లోపలికి వెళ్లింది.

ఆ ముష్టివాడు బస్సువెనకే వెళ్లడం చూసి బెదిరిపోయింది. బాబి చిన్నచేతులు ఊపుతూ నవ్వుతున్నాడు వాడినే చూసి.

వాడిని విదిలించుకునేందుకు ఒక్కటే మార్గం కనపడింది, వేరే ఊరికి మార్చుకోడమో, ఈ ఇల్లు ఖాళీచేసి దూరంగా వెళ్లిపోవడమో. దంపతు లిద్దరూ ఆలోచన చేసి చేసి ఆఖరికి ఇల్లు మార్చాలని నిశ్చయించారు. ఉద్యోగానికి వెళ్లేందుకు తనకి దూరమైనా సరే అని ఇల్లుచూసి ఎడ్వాన్సు ఇచ్చేశాడు రామం. ఇరుగూ పొరుగూ అదే బాగుందని సలహా ఇచ్చారు. రాత్రి అయితే ఆ బిచ్చగాడికి తెలుస్తుంది, పగలు వెళ్లిపోవాలని ఇల్లు ఖాళీ చేసేశారు. ఊహ తెలిసిన బాబికి బాగా అర్థం అయింది—తన నేస్తాన్ని వదిలించుకునేందుకే అమ్మా, నాన్నా ఇలా చేస్తున్నారని.

కొత్తఇంట్లో అన్ని సర్దుకున్నాక ఊపిరి తీసుకుని నెమ్మది పడింది శాంత. బాబికి సెలవులు, బస్సు రాదు, ఇంక ఆ బిచ్చగాడు ఈ పక్కలకే రాడని భార్యాభర్తలిద్దరూ చాలా సంతోషంగా ఉన్నారు. బాబి మాత్రం బిక్కముఖంతో అటు ఇటు వీధుల వైపు చూస్తూ ఎలాగో ఉన్నాడు. సరదాగా ఆడుకోడు. పక్కపిల్లలు పిలిచినా పలకడు. శాంతకి దిక్కు తోచలేదు.

ఒక రోజు సాయంత్రం బాబిని బతిమాలి, దగ్గిరలో ఉన్న పార్కు దగ్గిరికి తీసుకువెళ్లింది శాంత. పిల్లలంతా ఒకటే ఆటల్లో ఉన్నారు. బాబి మాత్రం తల్లిచేతిని పట్టుకుని, అలాగే నిలబడి

( ౩౦ వ పేజీ తరువాయి )

పోయాడు. నలుగురిలోనూ కలవక దిగాలుపడిన బాబికి ఎన్నో కబుర్లు చెప్పింది. నవ్వించాలని చూసింది. ఏం చేసినా, వాడిముఖంలో ఏలాటి మార్పు లేదు. "ఇంటికి పోదాం" అంటూ మారాం చేయగానే విసుక్కొంటూ బయులుదేరింది. అలా నాలుగు అడుగులు వేసిందో లేదో ఎదురుగా రామం వగరుస్తూ, "ఇంటికా? వద్దు. అలా ఎటయినా పోదాం, వాడు కనుక్కొని మన ఇంటి ఎదురుగానే తిష్ట వేశాడు" అన్నాడు మెల్లగా. ఎంత కష్టపడి ఇంత ప్లానువేసి వచ్చినా, అంతా వృథా అయింది. సెలవులకి ఏదైనా ఊరికి వెళ్ళాలని నిశ్చయించారు. వీధులన్నీ అలా తిరిగి తిరిగి బాగా చీకటిపడ్డాక ఇల్లు చేరుకున్నారు.

"ఆ. మరీని, ఎప్పురా, లేందే? మీకు ఉత్త భయం అంతే! ఎక్కడా లేడే!"

"చూసి చూసీ పోయి ఉంటాడు. వాడిని అంతదూరాన చూశాక నేను ఇంటికే రాలేదు. అలా తిరుగుతూ వచ్చాను. ఇలా పట్టాడేం, మనల్ని?"

బాబి పక్కమీద కదలడం చూసి మాటలు ఆపేశారు. ఆ రాత్రి అంతా ఇద్దరికీ తెగని ఆలోచన.

"పోనీ, పోలీసులకి చెబితే, వాడిపీడ వదలదా?"

"ఏ మని చెబుతాం? దొంగ అనా? వాళ్ళు అడిగినా, పిచ్చివాడిని అనగలడు. లాభం లేదు."

"పోలీసులకి ఏదైనా ఇచ్చి మన పక్కలకి రాకుండా చేద్దురూ. బాబిని ఎత్తుకుపోతాడేమో" అంటూ శాంత ఏడవడం చూసి రామానికి ఎటూ తోచలేదు.

తెల్లారి బస్సుకి తిరుపతికి ప్రయాణం అయారు పిచ్చిగాడు వదలాలని మొక్కుతూ. తిరుపతిలో రెండు రోజులు హాయిగా గడిచాయి ఆ దంపతులకి. కోతుల్ని చూసి కాస్త ఆటల్లో పడ్డాడు బాబి. ఏ పిచ్చిగాడిని, గడ్డం ఉన్నవాడిని చూసినా శాంత వణికిపోతూ పిల్లవాడిని దగ్గరగా తీసుకునేది.

తిరుపతినించి కాకినాడకి వెళ్ళాలని పట్టు పట్టింది శాంత. పుట్టింటికి వెళ్లడం ముఖ్యం కాదు గానీ, పిచ్చివాడిని వదిలించుకునే మార్గం అదొక్కటే తోచింది. ఒంటరిగా ఉన్న రామాన్ని చూసి చూసి పోతాడు.

శాంతని కాకినాడ పంపి రామం ఇల్లు చేరుకున్నాడు.

సెలవులు ముగియగానే శాంత వచ్చేసింది. దంపతు లిద్దరూ పిచ్చిగాడిని వదిలించుకున్నందుకు, బాబి గడ్డంవాడి సంగతే మరిచిపోయి ఆటల్లో పడ్డాడని సంతోషపడి పోయారు. వెంకటేశ్వరుడు కరుణించాడని దీపారాధన చేశారు.

ఆ సాయంత్రం మామూలుగా బస్సు దిగి బాబి రాగానే, బస్సు దగ్గరనుంచి ... దిగిరావడం శాంత గమనించి తెల్లబోయింది.

చేతిలో ఒక పెద్దసంచీ పెట్టి "ఇది, మీకే ఇవ్వమని ఆ పిచ్చిగాడు ఇచ్చాడు" అని వెళ్ళి పోయాడు.

శాంతకి ఏం అర్థం కాలేదు. ... మురికిగా ఉన్న ఆ సంచీని కసిగా ... బాబి అటు ... రకుండా.

ఆ రాత్రి బాబి నిద్రపోయాక భార్యాభర్తలిద్దరూ ఆ సంచీని పరిశీలించారు. దాంట్లో ఓ బొంత తప్ప ఇంకేం లేదు.

"బయట పారేద్దాం" అన్నది శాంత విసుగ్గా.

"ఉండూ, ఏం ఉందో దీంట్లో, ఎందుకని దీన్ని ఇచ్చాడో" అంటూ కత్తెరతో అంతా ఊడదీసేసరికి దాంట్లోనించి నోట్లు కిందరాలాయి. ఎంత డబ్బు! ఎన్ని వేలు! ఓ బట్టలో అన్నినోట్లూ పోగుచేశారు. ఆ నోట్లలోంచి ఓ కాగితం.

"ఇవన్నీ నా బాబికి" అని వ్రాసి ఉంది.

ఇద్దరి కళ్ళూ చెమ్మగిల్లాయి. "ఇతనెవరు? ఎవరితను?" ఈ ప్రశ్న మిగిలింది ఇద్దరికీ.

నిద్రరాని శాంతకి ఆ రాత్రి మనస్సంతా అగ్ని పర్వతంలా రగిలింది. ఆ అక్షరాలు అతనివే, సందేహం లేదు. అతనే. భూతద్దంలా కళ్లమీదికి ఆ అక్షరాలు వాలుతూన్నంత బాధ. తల తిరిగిపోయింది.

పదేళ్ల క్రితం ఇల్లు విడిచి పారిపోయిన మధు! అతనే. సందేహం లేదు. గుర్తు పట్టలేక, ఎంతపని చేశాను? ఏమయిపోయాడో! ఆగలేని, కన్నీళ్లతో ఏడ్చి ఏడ్చి అలిసిపోయింది, శాంత.

మామూలుగా తెల్లవారింది.

మాటల మధ్యన "ఎవరితను" అంటూనే రామం ఆఫీసుకి వెళ్లిపోయాడు.

ఏ పనీ చేయలేని అలసటతో శాంత మంచంమీద వాలిపోయింది. ★

